Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 305 పేజీలు 8 వెల : 5 ఆదివారం 06 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజీ |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



రాష్ట్రాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం

విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు

ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి

సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

## మంచి చేసే నాయకుడితో

# రాష్ట్రం అభివృద్ధి

**అమరావతి:** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు. దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు.

# వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే 'జమిలి'?..



**2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలతో ఈ భారీ వ్యయం ఆదా అవుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.**

జమిలి ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓ ప్రచారాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల సమయంలో వీటిని అమలు చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలతో ఈ భారీ వ్యయం ఆదా అవుతుందన్నారు.

**2034 తర్వాతే..**

"పార్లమెంటు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. దేశ జీడీపీలో 1.5శాతం పెరుగుదల కనిపిస్తుంది. విలువ పరంగా చూస్తే.. ఆర్థిక వ్యవస్థకు రూ.4.5లక్షల కోట్లు చేకూరుతాయి. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇదో ఉదాహరణ" అని కేంద్ర మంత్రి చెప్పారు. కొన్ని పార్టీలు దీనిపై అసత్య ప్రచారాలు చేస్తూ.. గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. 2034 తర్వాతే ఇవి అమలు అవుతాయని, ఇప్పుడు వాటికి పునాది మాత్రమే పడిందన్నారు.

**ట్రంప్ నుంచి నేర్చుకోవాలి - అఖిలేశ్ యాదవ్**

**ఎప్పటి నుంచో...**

"ఈ విధానంపై గతంలో అనేకసార్లు చర్చలు జరిగాయి. కేవలం నరేంద్ర మోదీ మాత్రమే దీన్ని తీసుకురాలేదు. 1960 నుంచి ఇది ఉనికిలో ఉంది. దీన్ని గుడ్డిగా వ్యతిరేకించే బదులు.. దాని ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని మద్దతిస్తే దేశం మరింత పురోగతి సాధిస్తుంది" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. డీఎంకే దివంగత నేత కరుణానిధి కూడా దీనికి మద్దతిచ్చారని.. కానీ, ఆయన కుమారుడు, ప్రస్తుత సీఎం (ఎంకే స్టాలిన్) మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఇది ఏ ఒక్కరి ప్రాధాన్య ప్రాజెక్టు కాదని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిందని స్పష్టం చేశారు.



2లో..

# వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

కాథలిక్ చర్చిల ఆస్తుపై ఆర్ఎస్ఎస్ కన్ను

సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్



# గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం

కావాలనే ఫేక్ వీడియోల సృష్టి

అటవీ జంతువులకు ప్రాణహాని జరగినట్లు చిత్రీకరణ

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని

మిగతా 2లో

## మైనార్టీలపై గాంధీలది

# కపట ప్రేమ

వక్ఫ్ చట్టం సందర్భంగా నోరుమెదపని రాహుల్

సభకు ఎందుకు రాలేదో ప్రియాంక చెప్పాలి

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

బిసిలంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటులో నిర్లక్ష్యం విగ్రహసాధనకు 8న ఇందిరాపార్క్ వద్ద దీక్ష విగ్రహ సాధనాదీక్ష పోస్టర్ ఆవిష్కరనలో కవిత

2లో..





2లో..

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక



2లో..

# తుదిదశకు

## మావోయిస్టుల ఏరివేత

2026 మార్చినాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

బిఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు

ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం

రజతోత్సవ సభపై నేతలతో చర్చలో కెసిఆర్



2లో..

# తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

రాయ్‌పూర్: 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు.

గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

# మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

హైదరాబాద్: దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా దుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూఢీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణ మన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తనకుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం

వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు- వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

# వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిష్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ: శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# కుటుంబంతో కలసి పోయిన బాబు

అమరావతి: ఓసామాన్యుడి ఇంటికవి వెళ్లి వారిని పరామర్శించిన సిఎం చంద్రబాబు... వారింట్లో వారికే చాయ్ అందించారు. తానే స్వయంగా ప్లేట్లో పెట్టుకుఇన కుటుంబ సభ్యులకు స్వయంగా అందించారు. ఈ సంఘటనతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. పేదలకు సేవ చేస్తూ.. వారికి అన్నివేళలా అందుబాటు-లో ఉంటానని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు శనివారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటు-ంబాలతో సీఎం మాట్లాడారు. ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లిన సీఎం.. కుటు-ంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అందరికీ స్వయంగా కాఫీలు అందించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు చొరవకు ఆ కుటు-ంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

**గజ్వేల్:** తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని

కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల



పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే

కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్,

హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

# గచ్చీబౌలి భూమలుపై దుష్ప్రచారం

సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి




కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి

చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక



**సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ**

**విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు**

హైదరాబాద్: హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో ఛైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ ఛైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు.

# ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన సన్మానం

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, శిల్పా ఎస్టేట్,



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరుబిఏప్రిల్ 5 శనివారం**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, నియోజకవర్గ మరియు పట్టణ స్థాయి కమిటీల్లో నియమితులైన ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన నాయకులను గౌరవిస్తూ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు శ్రీ యం.కె. శివ ప్రసాద్ గారు వారిని సన్మానించడం జరిగింది.సన్మానితులు:మాచాని వెంకటేష్ %-% రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శినీలకంఠ %-% నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షుడుమాచాని సోమేశ్ %-% నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షుడుకామర్తి నాగేశప్ప %-% పట్టణ అధ్యక్షుడుబజారి రెడ్డి, కోటకొండ నరసింహులు %-% పట్టణ ఉపాధ్యక్షులుగడ్డం అంజి, కరే రాము %-% పట్టణ ప్రధాన కార్యదర్శులుగరవయ్య మాభాష, రఘువీర్ %-% పట్టణ కార్యదర్శులుఅల్తాఫ్, సోమేశ్, చంద్ర, బంటుపల్లి ప్రభాకర్, దొరబాబు %-% పట్టణ సహాయ కార్యదర్శులుకార్యక్రమంలో పాల్గొన్న వారువై. రుద్ర గౌడ్ %-% రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షుడునాయక్ ఎం.డి. షరీఫ్ %-% రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శికదిరికోట సునీల్ కుమార్ %-% జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ ఫయాజ్, పామయ్య, లతా రెడ్డి, నరసింహులు %-% పార్టీ నాయకులు, కార్యకర్తలు.ఈ సందర్భంగా పార్టీ పట్ల నిబద్ధతతో సేవలందిస్తున్న నాయకులను గుర్తించి గౌరవించడం ఆనందదాయకమనీ, ఈ అభినందన కార్యక్రమం పార్టీకి మరింత బలాన్నిచ్చేలా ఉందని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

## ఘనంగా బడేషా ఖాద్రి ఉరుసు మహోత్సవం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 5**



సి.బెళగల్ మండలంలోని గుండ్రేవుల, ఇనగండ్ల గ్రామాలలో శనివారం హజరత్ సయ్యద్ షా జలాలుద్దీన్ ఆల్ మరూఫ్ సయ్యద్ షా ఖాద్రి ఉరుసు మహోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. గుండ్రేవుల గ్రామంలో శనివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో సజ్జదా నసీన్ (పీఠాధిపతి) ఇంటి దగ్గర నుండి, ఇనగండ్ల గ్రామంలో పింజారి చాంద్బాషా ఇంటి దగ్గర నుండి గంధం కార్యక్రమం ప్రారంభమై భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా దర్గా వరకు చేర్చారు. బడేషా ఖాద్రి ఉరుసు ఉత్సవాలు తిలకించడానికి ఇనగండ్ల, గుండ్రేవుల గ్రామస్తులే కాక, ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు,ప్రజలు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం కిస్తీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ కోన వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 5**



సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోనా వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోనా వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రతి భక్తుడికి సీతారాముల కల్యాణం తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా ఏర్పాట్లు: జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం



**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 05.**

ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యపు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం తెలిపారు. ఒంటిమిట్టలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం సమీక్ష, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ట ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 120 గ్యాలరీలలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 16 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవం తిలకించేలా 15 ఎల్ ఈడీ స్క్రీన్ లు, ఆలయం , కల్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో 100 సిసి కెమెరాలు, 3 డ్రోన్ లు, 3 కంట్రోల్ రూమ్ లు, దాదాపు 2400 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 13 మెడికల్ టీంలు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెచ్ డి పీపీ - (18), దాస సాహిత్య ప్రాజెక్టు - (4,) అన్నమాచార్య ప్రాజెక్టు- (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మొదటిసారి కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా రెవెన్యూ, పోలీసులు, టిటిడి అధికారులతో కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఏర్పాట్లను జేఈవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీ జాన్ ఎర్విన్, టిటిడి సీఈ శ్రీ టి వి సత్యనారాయణ, ఎస్ ఈ ఎలక్ట్రికల్ శ్రీ వేంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శ్రీ కెఎల్ ఎన్ శాస్త్రి, రవాణా శాఖ జీఎం శ్రీ శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, శ్రీ సెల్వం, శ్రీ శివప్రసాద్, ఎస్టేట్ అధికారి శ్రీ గుణ భూషణ్ రెడ్డి, డిపిపి కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జగమంత రామామయం...

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 5**



చైత్ర శుక్ల నవమి శ్రీరామనవమి. శ్రీరామనవమి చైత్రశుక్ల నవమీ పునర్వసు నక్షత్రం మధ్యాహ్నము కర్కాటక లగ్నములో శ్రీరామచంద్రుడు అవతరించాడు.శ్రీరాముని జన్మదినమైన చైత్రశుద్ధ నవమి నాడు "శ్రీ రామ నవమి"గా పూజలు జరుపుకుంటుంటాం. దేశవ్యాప్తంగా రామునికి పూజలు జరుగుతాయి. శ్రీరామనవమి రోజున వీధులలో పెద్ద పెద్ద తాటాకు పందిళ్ళు వేసి, సీతారామ కళ్యాణం చేస్తారు. శ్రీ రాముడికి అరటి పండ్లంటే ప్రీతికరం. కొలిచేటపుడు అరటిపండ్లతో నివేదన తప్పనిసరి గా వుండాలన్నది సాస్త్ర నియమం. శ్రీ రామనవమి రోజున పానకం-వడపప్పు ప్రాముఖ్యత ఉంటుంది. నవమి రోజున పానకం-వడపప్పు తయారు చేసి మహా ప్రసాదంగా స్వీకరిస్తారు. దీని వెనుక ప్రాకృతిక పరమార్థమూ లేకపోలేదు. ఇది వేసవికాలం. కాబట్టి, వీటిని ప్రసాదరూపంలో సేవించడం వల్ల మనుషుల ఆరోగ్యం, ఆయుష్షు అభివృద్ధి కలుగుతాయని ఆయుర్వేదం సైతం చెబుతొంది.ఇళ్ళల్లో కూడా యధాశక్తిగా రాముని షోససోపచారాలతో పూజించి పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం చేసి అందరికీ పంచడం ఏనటి నుండో ఒక సాంప్రదాయంగా వస్తోంది.

శ్రీ రామచంద్రుడు వసంతరుతువులోని చైత్రమాసం శుద్ధ నవమి రోజు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మిట్ట మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో లోకాభి రాముడైన శ్రీరాముడు జన్మిచాడు. ప్రతి సంవత్సరం ఈ రోజునే శ్రీరామనవమిని జరుపుకోవాలన్నది సాస్త్ర నియమం.. రావణ సంహారం పిదప శ్రీరాముడు సతీసమేతంగా చైత్రశుద్ధ నవమి నాడే అయోధ్య రాజ్య పాలకుడిగా పట్టాభిషిక్తుడైనాడు. నాటి రోజే శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ రోజే కావడం విశేషం.

కోదండ రాముని కళ్యాణాన్ని చూసేందుకు మనమే కాదు సకల దేవతలు దివి నుండి భువికి దిగివచ్చి కల్యాణ మహోత్సవాన్ని చూసి పులకించిపోతారట. శ్రీరాముడు సత్యపాలకుడు,ధర్మాచరణం తప్పనివాడు,ఏకపత్నీ వ్రతుడు,పితృ,మాతృ,నిగ్రహం,సర్వ సద్గుణాలు మూర్తీభవించిన దయార్ధ హృదయుడు. రావణ సంహారం చేసి ధర్మాన్ని రక్షించదంతో పాటు అతి దుర్లభమైన మానవ జన్మను పొందిన మానవుడు ఎలా ఉండాలి, బంధాలను ఎలా గౌరవించాలి, కాపాడుకోవాలి అని ఆచరించి చూపించాడు శ్రీరామచంద్రుడు.

అందుకే ప్రతి ఏటా భద్రాద్రిలో జరిగే సీతారామ కళ్యాణాన్ని చూసి తరించిన వారి జన్మ సార్థకం అవుతుందని భక్తుల విశ్వాసం.మన కష్టాలను దూరం చేసే దేవుడు శ్రీరాముడు. ఏ కష్టం వచ్చినా పెద్దలు రామ రామ అనడం మీరు వినే ఉంటారు. జానకీవల్లభ అనేక మంత్రాలు జీవితంలో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటానికి, వృత్తిలో విజయాన్ని పొందడానికి, కష్టాలను తొలగించడానికి సహాయపడతాయి. రామ మంత్రాలను పఠించేవాడు చెడు నుండి రక్షించబడతాడు.

రామ మంత్రం మహిమ అద్భుతం. ప్రత్యేకించి, రామ మంత్రాలను పఠించడం ద్వారా శ్రీరాముడి ఆశీస్సులతో పాటు హనుమంతుని అనుగ్రహాన్ని పొందవచ్చు.

సి.బెళగల్ మండలంలో శ్రీ రామనవమి రోజున తెల్లవారుజామునే నిద్రలేచి, తలంటు స్నానం చేసి పసుపు రంగు దుస్తులు ధరించాలి. పూజామందిరము, ఇల్లు మొత్తం శుభ్రం చేయాలి. పూజామందిరము, గడపకు పసుపు, కుంకుమ ఇంటి ముందు రంగవల్లికలతో అలంకరించుకోవాలి. పూజకు ఉపయోగించే పటములకు గంధము, కుంకుమ పెట్టి సిద్ధంగా ఉంచాలి. పూజకు సన్నజాజి, తామర పువ్వులు, నైవేద్యానికి పానకం, వడపప్పు, కమలాకాయలు సిద్ధం చేసుకోవాలి. అలాగే పూజకు ముందు శ్రీరామ అష్టోత్తరము, శ్రీరామరక్షా స్తోత్రము, శ్రీరామాష్టకము, శ్రీరామ సహస్రము, శ్రీమద్రామాయణం వంటి స్తోత్రాలతో శ్రీరాముడిని స్తుతించాలి. ఇంకా శ్రీరామ పట్టాభిషేకము అనే అధ్యాయమును పారాయణము చేయడం ద్వారా శుభఫలితాలు చేకూరుతాయి. శ్రీ రామ నవమి రోజున సీతారామ కల్యాణం చేయించిన లేక కల్యాణంలో పాల్గొన్న సకల శుభాలు మరియు అష్టైశ్వర్యాలు కలుగుతాయి.

శివుడు పార్వతికి ఉపదేశించిన శ్లోకం:

శ్లో॥ శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ॥ సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే ॥

విష్ణు సహస్రనామ, శివసహస్రనామ స్తోత్రం ఒకసారి పారాయణం చేస్తే వచ్చే ఫలితం పై శ్లోకం 3 సార్లు స్మరిస్తే వచ్చే ఫలితంకి సమానం అని సాక్షాత్తు పరమేశ్వరుడు పార్వతీ దేవికి చెప్పాడు. కాబట్టి విశేష ఫలితానిచ్చే పై శ్లోకాన్ని యధాశక్తిన కనీసం 108 సార్లు జపిస్తే శ్రీ రామానుగ్రహం తప్పక సిద్ధిస్తుంది.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను,రాజ్యాంగ వ్యతిరేక చర్యలను వ్యతిరేకించండి.. సిపిఐ

### రాజ్యాంగాన్ని. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం. లౌకిక వ్యవస్థను పరిరక్షించుకుందాం

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా వ్యతిరేక విధాలను అవులంబిస్తూ ప్రశ్నించే వారిని %జు.ణ%.ల ద్వారా అణచివేతకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దేశవ్యాప్తంగా ముస్లిం ప్రజల హక్కులను హరించే అమెండ్మెంట్ బిల్లును అన్ని పక్షాల పార్లమెంటు సభ్యులు వ్యతిరేకిస్తున్నప్పటికీ పార్లమెంటులో ఆమోదించడానికి వ్యతిరేకించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు పిలుపునిచ్చారు.జిల్లాలోని పట్టణ మండల ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సమావేశం బేతంచెర్ల పట్టణంలోని స్వరూప్ బిల్డింగ్ లోని హాలు నందు భార్గవ అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు గారు మాట్లాడుతూ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము రాజ్యాంగ వ్యతిరేక చర్యలు అమలుచేస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం లోకి వ్యవస్థ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యాన్ని కాపాడానికి సన్నద్ధం కావడానికి రాజకీయ ప్రచారాన్ని నిర్వహించాలని రైతుల ఆందోళన ఫలితంగా రద్దు చేసిన నల్ల చట్టాలను తిరిగి దొడ్డిదారిన తీసుకరావడా న్ని ప్రయత్నిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నివసిస్తూ మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుండి ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు ప్రచార ఆందోళన సందర్భంగా స్కూటర్ ర్యాలీ నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలలోలోక్ సభ సీట్లు తగ్గించి ఉత్తదారి రాష్ట్రాలలోతమ ప్రాబల్యం.సీట్లు పెంచుకోవడానికి భాషా విధానం పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ముస్లిం ఆస్తులను కార్పొరేటర్స్ శక్తులకు కట్టబెట్టడంలో భాగంగా ముస్లింలకు మేలు చేస్తానని ఒకవైపు చెపుతూ మరో వైపు ముస్లిం లకు చెందిన వక్ఫ్ బోర్డు భూములను.ఆస్తులను.అమెండ్మెంట్ బిల్లు పేరుతో రాజ్యసభలో ఆమోదించేందుకు దొడ్డిదారిన పాల్పడడం దుర్మార్గమైన అందుకు నిరసనగా ఈనెల7తేదీ జిల్లాలోని అన్ని మండలాల్లో నిరసన తెలపాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను చిత్త శుద్ధితోఅమలు పరచాలని పేదలకు ఇళ్ల స్థలాలు అరులైనవారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుంకయ్య.కే.రాధాకృష్ణ కే.భాస్కర్.ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు పట్టణ మండల కార్యదర్సులు.జీ సోమన్న.శివయ్య. నారాయణ.వి.వెంకటేష్.సుబ్బారెడ్డి,అలంకొండ భాష.ఇస్మాయిల్.రజాక్.మధు.మనోహర్. తిరుమలేష్ దస్తగిరి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,శ్రీకర్,భాస్కర్, ఏసన్న,శ్రీను,సాయి,తదితరులు పాల్గొన్నారు



## మహోన్నత నాయకుడ్ని స్మరించుకోవడం అదృష్టం: ఎ.ఎస్.ఓ శ్రీనివాసులు

**సి.బెళగల్ ఉత్తేజిత ప్రతినిధి :ఏప్రిల్ 5**

నేటి యువతకు ఆదర్శ నేత బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన సేవలు మరువలేనివని సి.బెళగల్ మండల పరిపాలనాధికారి శ్రీనివాసులు అన్నారు. శనివారం సి.బెళగల్ మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి సాధించిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని, రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరూ ఆయన నీతి, నియమాలను పాటిస్తూ, ప్రజలకు సేవ చేయాలన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని స్మరించుకోవడం మనందరి అదృష్టమని తెలిపారు. అనంతరం ఏపీఓ రామన్న మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప మానవతావాది, పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిని, ఆయన ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారని, ఆయన అడుగుజాడల్లో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మంజుల, టెక్నికల్ అసిస్టెంట్లు ఉమామహేశ్వరి, రాజశేఖర్, మురళీమోహన్, లక్ష్మి, ఉపాధిహామీ సిబ్బంది జితేందర్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు ప్రతాప్ యాదవ్

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

తుగ్గలి మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొంది మడుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ యండ చౌడప్ప నేతృత్వంలో గ్రామ సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం

అధికారంలోకి వచ్చాక జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువతి యువకులు ఎవ్వరూ కూడా నష్టపోకూడదని పార్టీ కోసం పని చేసిన టీడీపీ కుటుంబ సభ్యులు బాగుకోసం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు.పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తలు

అభిమానులు మహిళలు యువతి యువకులు ఎవ్వరి కుటుంబాలలో అయినా ప్రమాదవశాత్తు మరనించినా,సాదారణ మరణాలు సంభవించినా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మృతి చెందిన కుటుంబాలకు ప్రమాదంలో మరణిస్తే 5లక్షల రూపాయలను,సాదారణ మరణాలు సంభవించినా వారికి 2లక్షల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొంది మడుగుల టీడీపీ నాయకులు కార్యకర్తలు కాసీము,వార్డ్ మెంబర్ వీరేంద్ర,లక్ష్మి నారాయణ,రాముడు, నరేష్,ఈరన్న,రాజు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# బాబు జగజీవన్ రామ్ జయంతి

## ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 శనివారం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక,సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గార్ల ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో భారతదేశ రాజకీయ, సామాజిక రంగాల్లో సుస్పష్టమైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు బాబు జగజీవన్ రామ్ గారి 110వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వై. రుద్ర గౌడ్ అధ్యక్షత వహించగా,నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీ రుద్ర గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "బాబు జగజీవన్ రామ్ భారతదేశానికి ఒక సమతా వేదికగా నిలిచిన నాయకుడు. నిన్నటిదాకా అణచివేయబడిన వర్గాలకు గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు. అనేక కేంద్ర మంత్రి పదవులు చేపట్టి వ్యవసాయం, రక్షణ, రైల్వే, కార్మిక శాఖల్లో కీలక మార్పులు తీసుకొచ్చారు. 1971లో జరిగిన భారత్%–పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన నాయకత్వం దేశాన్ని గర్వపడేలా చేసింది. ఆయన జీవితమంతా శ్రమజీవులకు, బహుజన వర్గాలకు గౌరవం లభించేలా, సమానత్వం స్థాపించేలా పోరాటమే. ఆయన చూపిన మార్గం మనందరికి పాఠం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా అదే ధ్యేయంతో ముందుకెళ్తోంది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతున్నది. "న్యాయమే మా ధ్యేయం" అన్న ఆత్మవిశ్వాసంతో పార్టీ పని చేస్తోంది.గత మా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, పింఛన్, రేషన్, రైతు భరోసా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా నిజమైన సామాజిక న్యాయాన్ని సాధించాము." అని అన్నారుఈ కార్యక్రమంలో పార్టీలోని పలువురు నాయకులు బాబు జగజీవన్ రామ్ గారి భావజాలాన్ని గుర్తు చేస్తూ, ఆయన చూపిన మార్గంలో పార్టీ నడుస్తున్నదని వివరించారు. సామాజిక న్యాయం అనేది కేవలం మాటలలో కాదు, కార్యాలలో కనిపించాలన్నది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వారు పేర్కొన్నారు.ఈ జయంతి వేడుకలో వైయస్ఆర్ సిపి రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి,వైయస్ఆర్ సిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, వైయస్ఆర్ సిపి రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్,జిల్లా సమాచారం హక్కు చట్టం విభాగం జిల్లా అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు

ఖాసీం బేగ్,నియోజకవర్గ చేనేత అధ్యక్షులు నీలకంఠ,నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షులు మాచాని సోమేశ్,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,పట్టణ ఉపాధ్యక్షులు బజారి రెడ్డి,కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యాదర్శులు గడ్డం అంజి,కరే రాము,పట్టణ కార్యదర్శులు గురువయ్య మాభాష ,రఘువీర,పట్టణ సహాయ కార్యదర్శులు అల్తాఫ్,సోమేశ్, చంద్ర,దొరబాబు,బంటుపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు/ఇంచార్జులు డిష్ కేశవరెడ్డి,వెంకటాపురం బజారి,పాల శ్రీనివాస్ రెడ్డి,పామయ్య,సయ్యద్ ఫయాజ్,వడ్డే వీరేష్, నాగేంద్ర,నాయకులు లతరెడ్డి, ఆర్.యస్.భాష,ప్రభాకర్, రాజశేఖర్, గొనెగండ్ల నాయకులు కాసి రెడ్డి,దొరబాబు, రంగన్న నాయుడు ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘటితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అడ్వాన్స్ హ్యాపీ బర్త్ డే ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 శనివారం మామూలుగా చాలామంది నేను డాక్టర్ కావాలి అనుకున్న కానీ పరిస్థితుల అనుకులించకా ఇతర రంగాల్లో స్థిరపడాల్సి వచ్చింది అని చెబుతారు నిజానికి మన ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి డాక్టర్ గా చదువుకొని వైద్యవృత్తిలో కోనా సాగితే కొంత మందికి మాత్రమే సేవా చెయ్యగలం అని భావించి తన తండ్రి మరణించిన తరువాత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాజాకీయ రంగప్రవేశం చేసి తన తండ్రిని నమ్ముకున్న వారి కోసం తనను నమ్ముకున్న వారి కోసం ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు సేవ చేయాలి అనే సదుద్దేశంతో ఎన్నో ఇబ్బందులను ఎదురుకొని మొదటి ప్రయత్నంలోనే మొదటి ప్రయత్నంలోనే ఎమ్మిగనూరు ప్రజల ఆశీర్వాదం తో విజయం సాధించి M LA గా గెలిచి ప్రజా సమస్యలను ప్రజాక్షేత్రంలో పరిష్కారం చూపుతున్న నాయకులు మన ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి

## జైశ్రీరామ్ ...నేడే శ్రీరామనవమి శుభాకాంక్షలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 శనివారం పట్టణ మరియు గ్రామీణ ప్రజలందరికీ మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ మరియు వ్యాపారవేతలకు ప్రభుత్వ అధికారులకు రాజకీయ నాయకులందరికీ–పాత్రికేయులకు– పోలీస్ – రెవెన్యూ –మున్సిపల్ ప్రభుత్వ అధికారుల అందరికీ శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు..సకలగుణాల వల్లభుడుగా తండ్రి మాట జవదాటని కొడుకుగా రాజ్య ప్రజల సంక్షేమాన్ని కోరే రాజుగా స్త్రీల జోలికి శత్రువులుఅంతమందించిన ధీరుడు సీతమ్మ వారి భర్తగా ఇలా శ్రీరాముడు వలె ప్రతి ఒక్క కుమారుడు ఉండాలని ప్రతి ఒక్క తల్లిదండ్రుల ఆశ అందుకే శ్రీరాముడిని ఆదర్శప్రాయమైన దేవుడు అయ్యాడు...ఆ కోదండ రాముడి కళ్యాణం సీతమ్మ వారితో జరుగుతున్న శుభతరణంలో ఈనాడు ఆనాడు వివాహ వ్యవస్థకు సీతారాముల కళ్యాణం ఆదర్శం.. ఆ కోదండ రాముడు తో సీతమ్మ వారి కళ్యాణం జరుగుతున్న శుభ తరుణంలో అందరికీ శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు... పందికోన ఈరన్నతెలుగుదేశం పార్టీ టౌన్ 27వ వార్డునాయకులుజైశ్రీరామ్ జైశ్రీరామ్...

# బాబు జగ్జీవన్ రాం ఆశయ, సాధనకై కృషి చేయాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



మంత్రాలయం ఏప్రిల్ 5 శనివారం

40 సంవత్సరాలు రాజకీయవేత్తగా, 30 సంవత్సరాలు పార్లమెంటేరియన్ గా ఉన్న వ్యక్తికి భారతరత్న ఎందుకు ఇవ్వలేదు? బిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు రామతీర్థం అమరేష్మంత్రాలయం నియోజకవర్గం బిఎస్ఎస్ , నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి హాజరైన బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్ లు మాట్లాడుతూ మహనీయులైనటువంటి బాబుజగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం నిరంతరం ఐక్యమత్యంతో మేము ముందుకు వెళు_న్నామని అందుకు కర్నూలు జిల్లాలో ఉండబడే ప్రజలు మా వెన్నంటే ఉండి మా ఎదుగుదలకు కృషి చేయాలని అన్నారు , మేము చేసిన పోరాటం రచుమర్రి గ్రామంలో దళితులను సాంఘిక బహిష్కరణకు గురి చేస్తే వారికి వారికి అండగా పోరాటం, కామవరంలో దళితులను చంపితే వారికి అండగా, అదే విధంగా వివిధ సమస్యలపై అట్రాసిటీ గురైన బాధితులు గురజాల, పొనగలదిన్నె, హొలగుండా, కామవరం, కోయిలతోట, ఆదోని, కల్లుకుంట, కోటేకల్ వివిధ గ్రామాల ఎస్సీ ప్రజలకు అండగా నిరంతరం పోరాటం చేశామని గుర్తు చేశారు. ముఖ్యంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన 40 సంవత్సరాల రాజకీయవేత్తగా, 30 సంవత్సరాలు పార్లమంటేరియన్ గా అనేక లికేంద్ర క్యాబినెట్ పదవుల్లో ఉంటూ లిదేశానికి రక్షణ ,ఉప ప్రధాని ,వ్యవసాయ, తంతి తపాలా వివిధ శాఖలో సేవలు అందించిన మహనీయుడికి లిభారతరత్న ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించార దీనిని బట్టి చూస్తే ఒక లిచామర్ కులస్తుడు అయినందుకే బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్నతో కీర్తించలేదన్నారు అదే బిజెపిలో ఒక పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా సేవలందించిన లివాజ్ పై కు భారతరత్న ఇచ్చి ఇలాంటి మహనీయులకు ఇవ్వకపోవడమేంటని బిజెపి ప్రభుత్వం సూటిగా ప్రశ్నించారు, తక్షణమే బాబు జగ్జీవన్ రామ్ గారి చేసిన సేవలను పరిగణలోకి తీసుకొని ఆయనకు భారతరత్నతో కీర్తించాలని

మాట్లాడారు, తెలుగుదేశం ప్రభుత్వం వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు బాబు జగ్జీవన్ రాం ఆశయ సిద్ధాంతాలు కనుగుణంగా పని చేశారన్నారు, లిప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి రెఫర్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో లిబిఎస్ఎస్ నాయకులు చిలకలడోన దేవిపుత్ర, ప్రసన్న కుమార్, రామతీర్థం సుజ్ఞానం, రామతీర్థం దావీదు, మీనుగ లుర్దు, కరుణాకర్, డేవిడ్, నరసప్ప, యేసురాజు తదితరులు పాల్గొన్నారు.

## డా!! బాబు జగ్జీవన్ రామ్ ఎమ్మిగనూరు మాచాని సోమప్ప కూడలి లో 110 వ జయంతి వేడుకలు ఘనంగా,అట్టహాసంగా జరిగాయి.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 శనివారం పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం లో అధ్యక్షులుగా %MEF% పట్టణ ఉపాధ్యక్షులు దేవపుత్ర నిర్వహిస్తూ ఈ కార్యక్రమం లో మొదటగా%MEF% ఎమ్మిగనూరు తాలుక అధ్యక్షులు ముప్పసాని.సుధాకర్ మాట్లాడుతూ.. డా!!బాబు జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 జన్మించడం జరిగింది. – జులై 6 1986 న మరణించడం జరిగింది.) ఆయన జీవించి ఉన్నా కాలంలో ఆయన బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన మొదటి స్వాతంత్ర్య సమర యోధుడు మరియు సంఘ సంస్కర్త. బీహార్ లోని వెనుక బడిన వర్గాల నుంచి భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారు.%MEF% ఎమ్మిగనూరు ఇంచార్జి %వీజ%. గిడ్డయ్య మాదిగ మాట్లాడుతూ.. డా!!బాబు జగ్జీవన్ రామ్ గారి బయొగ్రఫి పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా,మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా, కరవు కోరల్లో చిక్కిన భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగుల నేర్పరిచిన భారత దార్శనీకునిగా, బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను ఆధునికీకరించే దిశగా అడుగులు వేసిన రైల్వేమంత్రిగా, కయ్యానికి కాలుదువ్విన శత్రువును మట్టికరిపించి భారతదేశానికి విజయాన్ని అందించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి యావత్ భారత్ ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారు.

# స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ గారి సేవలు ఎనలేనివి, ఆదర్శనీయం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 05**



భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ గారి జీవితం చిరస్మరణీయం, ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అన్నారు. శనివారం ఉదయం స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా తిరుపతి పట్టణంలోని బైరాగి పట్టెడ నందు సాంఘిక సంక్షేమ శాఖ వారి తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ పార్క్ లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, మాజీ మంత్రి పరశరత్నం తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మీడియా తో మాట్లాడారు. అనంతరం బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం ఆదర్శనీయమని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలనే ఆదేశాలను అనుసరించి ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అసోసియేషన్ వారు, పలు సంఘాల వారు, అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, సంక్షేమ హాస్టళ్లు తదితరాల్లో వారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి, బాబూ జగ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకోవడం జరుగుతోందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారు స్వాతంత్ర్యం సిద్ధించడానికి అలాగే స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేసిన వ్యక్తి అని ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని తెలిపారు. చాలా చిన్న వయస్సులోనే రాజకీయాల పట్ల ఆకర్శితులై రాజకీయాల ద్వారానే ప్రజలకు మంచి చేయగలమని నమ్మి ఎక్కడో బీహార్ లోని మారుమూల ప్రదేశం నుండి వచ్చి తన రాజకీయ జీవితంలో ఎంఎల్ఏ , ఎంఎల్సి , మంత్రి , మరియు కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా, ఉప ప్రధాని గా వివిధ హొదాలలో 32 ఏళ్ల పాటు పనిచేసి నేడు మనందరి మనసులలో నిలిచిపోయారని అన్నారు. పలు శాఖలకు మంత్రిగా పని చేసిన ఆయన కార్మిక శాఖ మంత్రిగా పని చేసినప్పుడు కార్మికులకు వేతనాలు, భద్రత తదితర వాటిపై పలు సంస్కరణలు తీసుకుని వచ్చారని, అవి ఇప్పటికీ అమలులో ఉన్నాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, బలహీన వర్గాలకు చెందిన వారి కోసం సివిల్ ప్రొటెక్షన్ రైట్ యాక్ట్ ను తీసుకుని వచ్చారని వారి సేవలు ఆదర్శనీయమని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోసం తన వంతు పాత్ర పోషించారని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ వంటి మహొన్నత వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత తమ జీవితంలో ముందుకు వెళ్ళాని ఆకాంక్షించారు. మీడియాతో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కూడా ఎన్టీఆర్ జిల్లాలో ఒక గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. సిఎం గారు మరీ ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్ల లో వసతుల కల్పనపై ప్రతేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని సూచించారని, ఆ దిశలో మన జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలో, గురుకుల

పాఠశాలలలో ఉన్న మరమ్మత్తులు, పునరుజ్జీవన పనులు పెద్ద ఎత్తున 25 కోట్ల సిఎస్ఆర్ నిధులతో మరియు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టడం జరుగుతోందని తెలిపారు. గౌ. ముఖ్యమంత్రి ఆదర్శవంతమైన %ు%4 విధానం మేరకు పేదరికంలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారికి అట్టడుగు 20 శాతం మందికి టాప్ లో ఉన్న పది శాతం మందితో అనుసంధానం చేసి వారి జీవన ప్రమాణాలను పెంచే కార్యక్రమానికి ఈ మధ్యనే శ్రీకారం చుట్టారు అని, ఆ మేరకు జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మన జిల్లాలో అట్టడుగు 20 శాతం మంది పేదలను, టాప్ పది శాతం వారి.

## "బాబూ జగ్జీవన్ రామ్" గారి 117వ జయంతి వేడుకల్లో టిడిపి కార్యకర్తలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 శనివారం స్వాతంత్ర్య సమర యోధుడు, పరిపాలనా దక్షులు, దళిత సమాజ అభ్యున్నతికి తన జీవితాన్ని ధారపోసిన మహ వ్యక్తి "శ్రీ బాబూ జగ్జీవన్ రామ్" గారు దేశానికి ఆ మహనీయుడు సేవలను గుర్తు చేసుకుంటూ. వెనుక బడిన వర్గాల ఆశాజ్యోతి మరియు స్వాతంత్ర్య సమర యోధుడిగా, బారత మాజీ ఉప ప్రధానిగా ఆయనసేవలు చిరస్మరణీయం. నేడు "బాబూ జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి వేడుకల్లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించిన పార్టీ శ్రేణులు, అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి ఏ ఒక్క వర్గానికో, ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదు.. పాలన సామాన్య ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు చేరువగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ - మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 05.**



నేటి యువతకు ఆదర్శ నేత బాబు జగజ్జీవన్ రామ్ అని, ఆయన సేవలు మరువలేనివి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు శైలజ, అనిత, కుమారి, రేవతి, కల్పన తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి సాధించిన గొప్ప నాయకుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరూ ఆయన నీతి, నియమాలను పాటిస్తూ రావాలని, ప్రజలకు సేవ చేయాలని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గొప్ప మానవతావాది, పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జగజ్జీవన్ రామ్ అన్నారు. గొప్ప మానవతావాది అయిన ఆయన ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 20ఏళ్ల తర్వాత ఎగిరిన టిడిపి జెండా..గిత్త

**వీరం రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి..**

**కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్న చంద్రబాబు**

**మార్కెట్ యార్డ్ చైర్మన్ కు అభినందనలు**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్**



5 -: సామాన్య కార్యకర్తకు టిడిపి టికెట్ ఇస్తాడంటే ఎవరు నమ్మలేదని కార్యకర్తకు టికెట్ ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందని నంద్యాల పార్లమెంటు తెదేపా ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాండ్ర స్వగృహమైన అల్లూరులో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రైతు కుటుంబానికి చెందిన మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల సంతోషం సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామీణ ప్రాంత రైతుల సలహాలు సూచనలు తీసుకుని మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు . అంతేగాక చంద్రబాబు ఆశీస్సులతో , మాండ్ర శివానందరెడ్డి సహకారంతో సామాన్య కార్యకర్తకు టికెట్ ఇవ్వడంతో 20ఏళ్ల తర్వాత నందికొట్కూరులో టిడిపి జెండా ఎగిరింది అని టిడిపి కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని తెలిపారు . పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కష్టపడి పని చేసిన కార్యకర్తలను నాయకులను గుర్తించి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు .ముందుగా ఇటీవల నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ గా వీరం ప్రసాద రెడ్డి కి నామినేటెడ్ పదవి ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , యువ నాయకులు నారా లోకేష్ , వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు , మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి ,ఎన్. ఎం. డి ఫరూక్ ,టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి , జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, మాండ్ర, వీరప్రసాద్ రెడ్డి , సురేంద్రనాథ్ రెడ్డి ,సుధాకర్ లకు పూలమాలవేసి దుశ్యాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ ,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మహేశ్వరరెడ్డి , బిజినవేముల గ్రామ సర్పంచ్ రవి యాదవ్ , మున్సిపాలిటీ కౌన్సిలర్లు జాకీర్, గుంజుపల్లె భాస్కర్ రెడ్డి మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్



యువత ఆదర్శంగా తీసుకోవాలి. నందికొట్కూరు పట్టణంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 5**

బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని,యువత ఆదర్శంగా తీసుకోవాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సంధర్భంగా శనివారం నందికొట్కూరు ఎంపీడీఓ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మండలం అధికారులు, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి, హరితవిప్లవానికి సహాయ సహకారాలు అందించారని , అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాద్ రెడ్డి,ఎంపీపీ మురళి కృష్ణా రెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాధ్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, మున్సిపల్ కమీషనర్ బేబీ, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, జాకిర్ హుసేన్, బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి, టీడీపీ పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి, అలంపూర్ రవీంద్ర నాయుడు, మాధవరం రత్నం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఎస్సై చంద్రశేఖర్**

**నందికొట్కూర్ ఏప్రిల్ 5 ఉత్తేజిత ప్రతినిధి**



రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని నందికొట్కూరు ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని లోకల్ ఆటో డ్రైవర్లు మరియు మోటార్ వాహనాల యజమానులకు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో ఆయన మాట్లాడారు.అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు అనుమతి లేకుండా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కనీస రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ద్వారా జరిగే రోడ్ యాక్సిడెంట్లను నివారించవచ్చని, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. జాతీయ రహదారిపై పరిమితికి లోబడి వాహనం వేగం ఉండాలని పరిమితికి మించి వాహనాన్ని నడిపితే స్పీడ్ గన్ ద్వారా గుర్తించి వారిపై ఫైన్ నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ...జిల్లాలో 28 బ్లాక్ స్పాట్లను ఇప్పటివరకు గుర్తించినట్లు తెలిపారు. ఈ ప్రమాదాలకు ముఖ్య కారణం వేకువజామున నిద్రలో, రాత్రి 8 గంటల తర్వాత, అతివేగంగా, నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ చేయడమేనన్నారు. అనుమతించిన వేగం వరకే వాహనాలు నడపాలని, అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాన్ని కొని తెచ్చుకోకూడదని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు.

మైనర్లకు వాహనాన్ని ఇచ్చినట్లయితే తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది లక్ష్మీనారాయణ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి బీసీని కలిసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**నందికొట్కూరు ఏప్రిల్ 5 ఉత్తేజిత ప్రతినిధి**



పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని నూతనముగా ఎన్నికైన నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తనకు ఇచ్చిన యొక్క పదవిని బాధ్యతగా పనిచేసే రైతులకు మరియు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రికి తెలపడం జరిగింది ఇందులో భాగంగా వ్యవసాయం మార్కెట్లోలో ఉన్న సమస్యలు, రైతుల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన అభివృద్ధిపై చర్చించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛిమిర్చి దృశ్యాలవతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి కౌన్సిలర్లు భాస్కర్ రెడ్డి జాకిర్ హుస్సేన్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి పగడం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు !



ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్ధరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజాంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కులఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్ధరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే

ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని

ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్దిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్మం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అసరం.

# ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !

జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్యాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది.చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వ్టంల్గ÷జ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది.ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరను బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాధలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు తోణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్

యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు- కేంద్రం ప్రకటించింది.

# వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ పచ్చజెండా

**అనుకూలం 128.. వ్యతిరేకం 95**

**అర్ధరాత్రి దాటే వరకూ వాడీవేడి చర్చ**

**సదుద్దేశంతోనే రూపొందించామన్న ప్రభుత్వం**

**ముస్లింల హక్కులను హరిస్తుందని ధ్వజమెత్తిన విపక్షాలు**

**సవరణల వారీగా ఓటింగ్**

**ఇక రాష్ట్రపతి ముందుకు**



దిల్లీ: దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందింది. రాజ్యసభలో గురువారం అర్ధరాత్రి దాటే వరకూ విస్తృత చర్చ జరిగింది. విమర్శలు, ప్రతి విమర్శలతో సభ ప్రతిధ్వనించింది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సమాధానం అనంతరం సవరణల వారీగా ఓటింగ్ జరిగింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. బుధవారం లోక్‌సభలోనూ సుదీర్ఘ చర్చ తర్వాత ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు... గురువారం మధ్యాహ్నం రాజ్యసభ ముందుకు వచ్చింది. ఎగువసభలో బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడం సహా సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా వక్ఫ్ బోర్డు పనితీరు మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ బిల్లుకు మతంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. అన్నివర్గాలకు చెందిన ముస్లింలను వక్ఫ్ బోర్డులోకి తేనున్నట్లు కేంద్రమంత్రి చెప్పారు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగినట్లు సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాల కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు తెలిపారు. మద్దతివ్వాల్సిందిగా విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. ముస్లిం హక్కులను హరిస్తుందంటూ ప్రతిపక్ష నేతలు చేస్తోన్న ఆరోపణలను రిజిజు తోసిపుచ్చారు. ముస్లింలలోని షియా, సున్నీలతో పాటు ఇతర వెనుకబడిన తరగతుల వారు వక్ఫ్ బోర్డు సభ్యులుగా కొనసాగేలా కొత్త నిబంధనలు చేర్చామని చెప్పారు. 22 మంది సభ్యులతో ఏర్పడే సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న సందేహాలకు సమాధానమిచ్చారు. ముస్లిమేతరులు అత్యధికంగా ఉంటారనే సమస్యే ఉత్పన్నం కాదన్నారు.

**కాంగ్రెస్‌పై నడ్డా ధ్వజం**

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటి హయాంలో ముస్లిం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చాయని భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జె.పి.నడ్డా దుయ్యబట్టారు. వారి హక్కులను గుర్తించలేదని చురకలు వేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం ముమ్మారు తలాక్‌ను రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళలు సగౌరవంగా జీవించేలా చేసిందని తెలిపారు. వక్ఫ్ బోర్డుల నిర్వహణలో పారదర్శకతను తీసుకొచ్చే బిల్లును తాను సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. తుర్కియే, మలేసియా, సౌదీ అరేబియా వంటి ముస్లిం దేశాలు ప్రత్యేక చట్టాల ద్వారా వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వాల నియంత్రణలోకి తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడేలా చేశాయని తెలిపారు. ఆ ఆస్తులను తీసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. వాటిని దుర్వినియోగం కాకుండా చూడటమే బిల్లు లక్ష్యమని వివరించారు. మాజీ ప్రధాని, జనతా దళ్ (సెక్యులర్) అగ్రనేత హెచ్.డి.దేవేగౌడ బిల్లును సమర్థించారు. ఎన్డీయే భాగస్వామ్యపక్షాలైన తెదేపా, జేడీయూ, శివసేన (శిందే) కూడా మద్దతిచ్చాయి.

**తీవ్రంగా వ్యతిరేకించిన ఇండియా కూటమి**

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి భాజపా ఈ బిల్లు తెచ్చిందని దుయ్యబట్టింది. రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున చర్చను ప్రారంభించిన ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్...అధికార పార్టీ దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)లో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సు కూడా ఈ బిల్లులో చేర్చలేదన్నారు. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించేలా ఈ బిల్లు ఉందని ఆరోపించారు. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలలో విభజన బీజాలు నాటేందుకు భాజపా యత్నిస్తోందని రాజ్యసభ విపక్ష నేత, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. అన్ని మతాలను సమానంగా చూడాలని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ కేంద్రానికి సూచించారు. పలు సందేహాలకు తావిస్తోన్న వక్ఫ్ బిల్లుపై ప్రభుత్వానికి తొందర ఎందుకని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా ప్రశ్నించారు. బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించిన బిజూ జనతా దళ్ (బీజేడీ)...పార్టీ ఎంపీలకు విప్ జారీ చేయలేదు. సభ్యులు తమ ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయవచ్చని సూచించింది. అయితే, రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీ ముజిబుల్లా ఖాన్...వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్‌తో పాటు డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ), వామపక్షాలు, టీఎంసీ సభ్యులు బిల్లును వ్యతిరేకించారు.

వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. అనంతరం సవరణల వారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటేశారు. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది. దీంతో పాటు 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లు'ను కూడా పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.

## మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనపై తీర్మానాన్ని ఆమోదించిన లోక్‌సభ

**పరిస్థితి అదుపులో ఉన్నా సంతృప్తికరం అనలేం: అమిత్ షా**



దిల్లీ: మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనను ధ్రువీకరిస్తూ గురువారం లోక్‌సభ ఓ చట్టబద్ధమైన తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సందర్భంగా లోక్‌సభలో జరిగిన చర్చలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మాట్లాడుతూ.. మణిపుర్‌లో సాధారణ పరిస్థితిని తిరిగి తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత నాలుగు నెలలుగా ఈశాన్య రాష్ట్రంలో ఎటువంటి హింస లేదని, శాంతియుతమైన పరిష్కారం కోసం కుకీ, మైతేయి తెగల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. 2023 మేలో ప్రారంభమైన అల్లర్లలో ఇప్పటివరకు 260 మంది మృతిచెందారని తెలిపారు. గత నాలుగు నెలల్లో ఆ రాష్ట్రంలో ఒక్క మరణమూ సంభవించలేదని స్పష్టంచేశారు. మణిపుర్‌లో పరిస్థితులు చాలావరకు నియంత్రణలో ఉన్నప్పటికీ, బాధితులు ఇప్పటికీ పునరావాస శిబిరాల్లో ఉంటున్నందున పరిస్థితిని సంతృప్తికరమని చెప్పలేమని అమిత్ షా పేర్కొన్నారు. మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనకు మద్దతు నిస్తూనే, ఆ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై భాజపా ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. దీనికి బదు లిస్తూ.. భాజపా హయాంలోనే ఈశాన్య రాష్ట్రంలో అల్లర్లు చెలరేగాయని అనడం సబబు కాదని అమిత్ షా అన్నారు. మణిపుర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ మాట్లాడుతూ.. తీర్మానానికి తమ పార్టీ మద్దతు ఇస్తోందని, అయితే రాష్ట్రంలో శాంతి



## చైనా 4 వేల చ.కి.మీ. ఆక్రమించింది: రాహుల్

దిల్లీ: మన దేశానికి చెందిన 4,000 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం సమాధానమివ్వాలని గురువారం లోక్‌సభ సమావేశ శూన్య గంటలో డిమాండు చేశారు. 'మన భూభాగంలోని 4,000 చదరపు కిలోమీటర్లను చైనా ఆక్రమించింది. అయినా మన విదేశీ వ్యవహారాల కార్యదర్శి (విక్రం మిస్రీ).. చైనా రాయబారితో కలిసి రెండు దేశాల 75 ఏళ్ల బంధం నేపథ్యంలో కేకు కోయడం నన్ను షాక్‌కు గురి చేసింది. ఈ 4,000 చ.కి.మీ. భూభాగాన్ని చైనా తీసుకుందా.. అనేదే నా ప్రశ్న' అని రాహుల్ నిలదీశారు. రాహుల్ ఆరోపణలను భాజపా ఎంపీ అనురాగ్ ఠాకుర్ ఖండించారు. కాంగ్రెస్ హయాంలోనే భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని తెలిపారు.

# రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం: మోదీ

బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోదీ థాయ్‌లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసంలోని గాథలు భాగమని మోదీ అన్నారు.

దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సు కోసం రెండు రోజుల పాటు గురువారం మోదీ థాయ్‌లాండ్ వెళ్లారు. ప్రధానుల భేటీ అనంతరం మోదీ మాట్లాడుతూ.. "భారత్-థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాళీ భాషల ప్రభావం నేటికీ



ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది. నా పర్యటన సందర్భంగా 18వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని హర్షం వ్యక్తంచేశారు.

భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ విజన్‌లో థాయ్‌లాండ్‌ది కీలక పాత్ర అని మోదీ అన్నారు. తమ రెండు దేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని,

విస్తరణ వాదాన్ని కాదని చైనాను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతి చెందిన వారికి భారత్ తరఫున సంతాపం తెలియజేశారు. ఈ సాయంత్రం ఆయన బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. బ్యాంకాక్ పర్యటనలో భాగంగా మోదీ పదవ 'రామ'గా కూడా ప్రసిద్ధుడైన థాయ్ రాజు మహా వజిరలాంగ్‌కోమ్‌ను కలుస్తారు.

## వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడి: సోనియాగాంధీ



వక్ఫ్ (సవరణ) బిల్లు- 2025పై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో సమాజంలో శాశ్వత విభజనను తీసుకురావడానికి భాజపా ప్రయత్నిస్తుందని విమర్శించారు. గురువారం సంవిధాన్ సదన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్టీ ఎంపీలను ఉద్దేశిస్తూ ఆమె మాట్లాడారు.

'వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడి చేయడమే. దిగువ సభలో ఈ బిల్లును తొక్కేశారు. మోదీ ప్రభుత్వం విద్య, పౌర హక్కులు, స్వేచ్ఛ, సమాఖ్య నిర్మాణం, ఎన్నికల నిర్వహణ ఏదైనా దేశాన్ని అగాధంలోకి లాగుతోంది. రాజ్యాంగం అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. దాన్ని కూడా కూల్చేయాలనేదే వారి ఉద్దేశమని మాకు తెలుసు. మోదీ ప్రభుత్వ వైఫల్యాలను, వారి ఉద్దేశాలను బహిర్గతం చేయాలి. ఏది సరైనది, ఏది న్యాయబద్ధమైనది అనేది ప్రజలకు తెలియజేసేందుకు అందరం కలిసి మన పోరాటాన్ని కొనసాగించాలి' అని సోనియా పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికే ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును తీసుకొస్తున్నారని ఆరోపించారు. దీన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు.

## ట్రంప్ సుంకాలు.. ఏం చేయాలనుకుంటున్నారు..?: రాహుల్ గాంధీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతులపై సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్ లపై కేంద్ర ప్రభుత్వం స్పందన తెలియజేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గురువారం లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్నారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత్-చైనా వివాదాన్ని ఆయన ప్రస్తావిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'చైనా భారత్‌కు చెందిన 4 వేల కి.మీ. పైగా భూభాగాన్ని ఆక్రమించింది. దీనిపై ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. అక్కడి రాయబారి ద్వారా ఈ విషయం బయటపడింది. దాన్ని తిరిగి తీసుకోవాలి' అని రాహుల్ పేర్కొన్నారు.

## విమానం అత్యవసర ల్యాండింగ్.. తుర్కియేలో చిక్కుకున్న 200 మంది భారతీయులు



లండన్ నుంచి ముంబయికి రావాల్సిన విమానం తుర్కియే లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. దాంతో అక్కడి మారుమూల విమానాశ్రయంలో బుధవారం రాత్రి నుంచి 200 మంది భారత ప్రయాణికులు చిక్కుకుపోయారు.

జాతీయ మీడియా కథనాల ప్రకారం.. లండన్ నుంచి వర్జిన్ అట్లాంటిక్ విమానం ముంబయికి బయలుదేరింది. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా తుర్కియేలోని మారుమూల ప్రాంతంలోని దియార్‌బకిర్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. అయితే ల్యాండ్ అయ్యే సమయంలో సాంకేతిక సమస్య తలెత్తిందని ప్రయాణికులు చెప్పారు. దాంతో దాదాపు 20 గంటలుగా ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. వారిలో 200 మందికిపైగా భారతీయులున్నారని మీడియా కథనాలు తెలిపాయి. అయితే తిరిగి వారు ఎప్పుడు గమ్యస్థానం చేరతారనే దానిపై స్పష్టత లేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి విమానయాన సంస్థ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే ప్రస్తుతం ఎదురైన సమస్యను పరిష్కరించేందుకు కావాల్సిన సౌకర్యాలు ఆ విమానాశ్రయంలో లేవని ఓ ప్రయాణికుడు వెల్లడించారు. సాధ్యమైనంత త్వరగా రవాణా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. తమకు విమానాశ్రయంలో తగిన సౌకర్యాలు లేవని, అది మిలిటరీ బేస్ కావడంతో అక్కడి నుంచి బయటకు వెళ్లడానికి కూడా లేదని తెలిపారు.

## నటిగా రీఎంట్రీ ఇవ్వనున్న కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ ?



కేంద్ర మాజీ మంత్రి తిరిగి నటిగా రాజకీయాల్లోకి రాకముందు సినీ, సీరియల్ నటిగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి ఆమె యాక్టింగ్‌కు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఆమె తిరిగి నటిగా రాణించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే ఆమె ఒక సిరీస్ కోసం వర్క్ చేయనున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు ప్రచురితమవుతున్నాయి.

బుల్లితెర వేదికగా ప్రసారమైన పలు ధారావాహికల కోసం గతంలో స్మృతి ఇరానీ వర్క్ చేశారు. ఏక్తా కపూర్ రూపొందించిన 'క్యోంకి సాస్ భీ కభీ బహు థీ' అనే సీరియల్ ఆమెకు నటిగా ఎంతగానో గుర్తింపు తెచ్చి పెట్టింది. 2000 నుంచి 2008 వరకూ ఈ ధారావాహిక విజయవంతంగా కొనసాగింది. ఇందులో స్మృతి.. తులసి అనే గృహిణి పాత్రలో నటించి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. కాగా, ఇప్పుడీ సీరియల్‌ను సిరీస్‌గా సిద్ధం చేయాలని ఏక్తా కపూర్ భావిస్తున్నారట. ఎక్కువ ఎపిసోడ్స్ లేకుండా పరిమితమైన ఎపిసోడ్స్‌తో దీనిని మరోసారి ప్రేక్షకులకు అందించాలని ఆమె ప్లాన్ చేస్తున్నారని కథనాలు వెలువడుతున్నాయి.

# ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచ మార్కెట్లు షేక్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలపై సుంకాలతో విరుచుకుపడ్డారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10% సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు. ట్రంప్ ప్రకటనతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అమెరికా సహా అన్ని ప్రధాన మార్కెట్లు పతనమవుతున్నాయి.

**ఆసియా మార్కెట్లు షేక్..**

ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం ఆసియా మార్కెట్లపై తీవ్రంగా పడింది. గురువారం ఉదయం జపాన్ నిక్కీ ఏకంగా 3.4 శాతానికి పైగా కుంగింది. ఈ దేశంపై అమెరికా అధ్యక్షుడు 24శాతం సుంకాలు విధించారు. ఇక, దక్షిణకొరియా కోస్పీ 1.9శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 1.8శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. భారత మార్కెట్లు కూడా గురువారం నష్టాలతో ప్రారంభమయ్యే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

**అమెరికా మార్కెట్ల పరిస్థితి ఇలా..**

ట్రంప్ ప్రకటనకు ముందు అమెరికా మార్కెట్లు స్వల్ప లాభాలు దక్కించుకున్నాయి. ఎస్అండ్‌పీ 500 సూచీ 0.7శాతం, డోజోన్స్ 0.6శాతం, నాస్‌డాక్ 0.9శాతం మేర లాభపడ్డాయి. అయితే, టారిఫ్‌లపై నిర్ణయం వెల్లడించగా.. అమెరికా ఫ్యూచర్ మార్కెట్లు కుదేలయ్యాయి. ఎస్అండ్‌పీ 500 ఫ్యూచర్స్ సూచీ 3 శాతం మేర పడిపోయింది. ఫ్యూచర్స్‌లో డోజోన్స్ 2 శాతం, నాస్‌డాక్ 4శాతం మేర కుంగాయి. దీంతో గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) నాటి ట్రేడింగ్‌లో అక్కడి మార్కెట్లు భారీ నష్టాలను మూటగట్టుకుంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**కొత్త రికార్డుకు పసిడి..**

టారిఫ్‌ల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ప్రపంచ మార్కెట్లు తీవ్ర ఊగిసలాడుతున్నాయి. దీంతో బంగారంలో పెట్టుబడులు పెట్టడం శ్రేయస్కరమని మదుపర్లు భావిస్తున్నారు. దీంతో పసిడి ధర ఆకాశాన్నంటుతోంది. తాజాగా మరింత పెరిగి కొత్త రికార్డును తాకింది. అమెరికా మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 0.4 శాతం పెరిగి 3,145.93 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఒక దశలో 3,167.57 డాలర్ల వద్ద సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్సు ధర 0.1శాతం పెరిగి 3,170.70 వద్ద కొనసాగుతోంది.

మరోవైపు గురువారం చమురు ధరలు కాస్త దిగొచ్చాయి. బ్రెంట్ ఫ్యూచర్స్ ధర 2.63 శాతం తగ్గి బ్యారెల్‌కు 72.98 డాలర్లుగా ఉంది. క్రూడ్ ఫ్యూచర్స్ కూడా 2.76శాతం తగ్గి 69.73 డాలర్లకు పడింది. ఇక, గురువారం నాటి మార్కెట్లో భారత రూపాయి విలువ 10-15 పైసలు క్షీణించే అవకాశాలు ఉన్నాయి.

## ఈపీఎఫ్ విత్‌డ్రా సులువు.. క్యాన్సిల్డ్ చెక్కు ఇక అక్కర్లేదు




ఉద్యోగ భవిష్య నిధి సంస్థ ఆన్‌లైన్‌లో నగదు ఉపసంహరణను మరింత సులభతరం చేసింది. ఇకపై ఆన్‌లైన్‌లో డబ్బును విత్‌డ్రా చేసుకోవాలంటే క్యాన్సిల్ చేసిన చెక్కు అప్‌లోడ్ చేసే అవసరాన్ని తప్పించింది. దీంతో పాటు బ్యాంక్ ఖాతాను యజమానులు ధ్రువీకరించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ ఫాస్ట్ ట్రాక్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియతో దాదాపు ఎనిమిది కోట్ల మందికి ప్రయోజనం చేకూరనుంది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతాలో నిధులు ఉపసంహరణ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలంటే యూఏఎన్ లేదా పీఎఫ్ నంబర్‌తో లింక్ చేసిన బ్యాంక్ పాస్‌బుక్‌కు సంబంధించిన చెక్కు ఫొటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత దరఖాస్తుదారుని బ్యాంక్ ఖాతా వివరాలు కూడా యజమానులు ఆమోదించాల్సి ఉంటుంది. అంటే ఈ రెండంచెల వెరిఫికేషన్ పూర్తయిన తర్వాతే నగదు చేతికందేది. ఈ అవసరాన్ని ఈపీఎఫ్‌వో పూర్తిగా తొలగించినట్లు కార్మిక మంత్రిత్వ శాఖ తెలిపింది. క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు క్లెయిమ్ తిరస్కరణల్ని తగ్గించేందుకు ఈ చర్యలు సాయపడతాయని పేర్కొంది.

## కొన్న రోజే వాహన రిజిస్ట్రేషన్, డెలివరీ: ఓలా ఎలక్ట్రిక్



దిల్లీ: ప్రముఖ విద్యుత్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ కొత్త విధానాన్ని ప్రారంభించింది. వాహనం కొనుగోలు చేసిన రోజే రిజిస్ట్రేషన్, డెలివరీలను ప్రారంభించినట్లు కంపెనీ తెలిపింది. తొలుత ఈ హైపర్ డెలివరీ సేవలను బెంగళూరులో ప్రారంభించామని, క్రమంగా దేశవ్యాప్తంగా ఈ సేవలను విస్తరిస్తామని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ విధానంలో ఓలా ఎలక్ట్రిక్ వాహనాలను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేసిన వారు కొన్ని గంటల వ్యవధిలోనే పూర్తిగా రిజిస్ట్రేషన్ చేసిన వాహనాన్ని తీసుకెళ్లొచ్చని కంపెనీ తెలిపింది. ఏఐ ఆధారిత ఆటోమేషన్‌కు, ఇన్- హౌస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టడం వల్ల రిజిస్ట్రేషన్ గడువు చాలా వరకు తగ్గుతోందని వివరించింది. వాహన కొనుగోలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను తగ్గించి మెరుగైన కొనుగోలు అనుభూతిని కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశమని ఓలా ఎలక్ట్రిక్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

## టారిఫ్‌ల ప్రభావం అంతంతే.. మోస్తరు నష్టాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: ట్రంప్ టారిఫ్ భయాలతో ఇన్నాళ్లూ చిగురుటాకులా వణికిన సూచీలు.. అధికారిక ప్రకటన తర్వాత మోస్తరు నష్టాలతో బయటడ్డాయి. చైనా, జపాన్ మార్కెట్‌లు భారీ నష్టాల్లో ముగియగా.. దేశీయ సూచీలపై ఆ స్థాయిలో ప్రభావం పడలేదు. ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు ఒత్తిడి కనిపించింది. ప్రతీకార సుంకాల నుంచి ఫార్మా ఉత్పత్తులను మినహాయించడంతో ఆ రంగం స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ 300 పాయింట్ల మేర క్షీణించగా.. నిఫ్టీ 23,250 పాయింట్ల ఎగువన ముగిసింది.

## పీపీఎఫ్‌లో నామినీ మార్పునకు ఛార్జీలుండవ్.. ఆర్థిక మంత్రి ప్రకటన

చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా ఓ నోటిఫికేషన్ ఇచ్చింది. పీపీఎఫ్‌లో నామినీ మార్పునకు ఇకపై ఛార్జీలుండవని అందులో పేర్కొంది. “పీపీఎఫ్ ఖాతాలకు సంబంధించి నామినీ వివరాలను మార్చుకోవడానికి ఆర్థిక సంస్థలు రుసుము వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ ఛార్జీలను తొలగించేందుకు జీవో తీసుకువచ్చాం. ఇటీవల ఆమోదం పొందిన బ్యాకింగ్ సవరణ బిల్లు ప్రకారం.. నలుగురు నామినీలను చేర్చుకునేందుకు వీలుంది” అని కేంద్రమంత్రి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పోస్టు పెట్టారు.

ఇలాంటి పొదుపు పథకాలకు నామినీ వివరాలు సమర్పించడం కీలకం. ఖాతాదారుడు మరణించిన సమయంలో ఖాతాలోని నిధులు నామినీగా పేర్కొన్న వ్యక్తికి బదిలీ చేస్తారు. ఈ వివరాలు సమర్పించేందుకు ఇప్పటివరకు రూ.50 వసూలు చేశారు. ఇకపై అలాంటి ఛార్జీ ఏమీ ఉండదని ప్రకటించిన కేంద్రం.. ఈ మార్పు ఏప్రిల్ 2నే అమల్లోకి వచ్చిందని పేర్కొంది.




## మన ఫార్మాకు ఊరట

**ట్రంప్ సుంకాల నుంచి మినహాయింపు**

**అమెరికాపై భారం పడుతుందనేనా?**

హైదరాబాద్: ఔషధాల ధర పెరిగి తమకే నష్టం జరుగుతుందని అనుకున్నారో... లేక ఇంకేమైనా అంశాలు ఉన్నాయో తెలీదు కానీ, మనదేశం నుంచి దిగుమతి చేసుకునే మందులపై సుంకాలు విధించే విషయంలో ట్రంప్ సర్కారు వెనకడుగు వేసింది. ఏప్రిల్ 2 అని భయపెడుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు, అన్నట్లుగా దాదాపు 60 దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై భారీగా పన్నులు వడ్డించారు. మనదేశంపై 27 శాతం పన్నులు మోపారు. కానీ ఇందులో ఫార్మా దిగుమతులకు మినహాయింపు ఉండటం ప్రత్యేకత.

భారత్‌పైనే ఆధారం: అమెరికా ప్రజలకు తక్కువ ధరలో జనరిక్ మందులను అందించడంలో భారతీయ ఫార్మా కంపెనీలదే క్రియాశీలకమైన పాత్ర. భారత్ నుంచి ఏటా దాదాపు 9 బిలియన్ డాలర్ల విలువైన మందులు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. భారతదేశానికి యూఎస్ ఎగుమతి చేసే మందులపై 10 శాతం పన్నులు వేస్తోందని, అందువల్ల తాము కూడా దాదాపు 25 శాతం వరకూ పన్నులు వేసేందుకు వెనకాడబోమన్నారు. అదే జరిగితే అమెరికా ప్రజలపై అదనపు భారం పడుతుందనే అభిప్రాయాలు అప్పటి నుంచి వ్యక్తం అవుతున్నాయి. జనరిక్ మందుల విభాగంలో మనదేశం పోషిస్తున్న క్రియాశీలకమైన పాత్రను అమెరికా గుర్తించిందని, అందుకే దేశీయ ఫార్మా జోలికి రాలేదని ఇండియన్ ఫార్మాసూటికల్ అలియన్స్ (ఐపీఏ) సెక్రటరీ జనరల్ సుదర్శన్ జైన్ వివరించారు. ఏపీఐ ఔషధాల కోసం చైనాపై, జనరిక్ ఫార్ములేషన్ల (ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు) కోసం భారత్‌పై అమెరికా ఆధారపడి ఉంది.

## క్రెడిట్ కార్డు సరైనది ఎంచుకోండి



రుణాలు తీసుకోవడం ఎంతో సులభంగా మారిన కాలంలో క్రెడిట్ కార్డు లేని వారంటూ ఎవరూ ఉండటం లేదు. చేతిలో డబ్బు లేకపోయినా అవసరమైనవి కొనుగోలు చేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఇప్పుడు మార్కెట్లో ఎన్నో రకాల క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉన్నాయి. ఇందులో మన అవసరాలకు సరిపోయే కార్డును ఎంచుకోవడం కీలకం.

అవసరం ఏమిటి అన్నది చెబితే చాలు.. దానికి తగ్గట్టుగా క్రెడిట్ కార్డును ప్రత్యేకంగా అందిస్తున్న రోజులివి. వస్తువుల కొనుగోలు, విదేశీ యాత్రలు, అత్యవసర వైద్య ఖర్చులు ఇలా దేని కోసం మీరు కార్డును తీసుకోవాలని అనుకుంటున్నారో ముందుగా స్పష్టంగా తెలుసుకోండి.

క్రెడిట్ కార్డులను విచక్షణ, బాధ్యతతో వాడితే ఎంతో ప్రయోజనకరం. నిర్ణీత పరిమితి వరకూ వీటిని వాడుకోవడం ద్వారా అత్యవసరాల్లో ఆర్థిక ఇబ్బందులు ఉండవు. అదనంగా ఇది అందించే రివార్డు పాయింట్లు, లాయల్టీలూ ఉంటాయి. కొనుగోళ్లపై ఆదా చేయడంలోనూ ఇవి సహాయం చేస్తాయి. సకాలంలో బాకీ చెల్లిస్తే చాలు ఎలాంటి రుసుములూ ఉండవు.

మీ ఖర్చుల అలవాట్లకు అనుగుణంగా ఉండే క్రెడిట్ కార్డును ఎంచుకోవడం ఎంతో కీలకం. చాలా కార్డులు కిరాణా, వినోదం, ప్రయాణం తదితర ఖర్చులపై నగదు వెనక్కి, రాయితీలను అందిస్తాయి. నిర్దిష్ట ఖర్చులకు అనుగుణంగా రూపొందించిన కార్డులూ ఉన్నాయి. ఉదాహరణకు తరచూ ప్రయాణిస్తుంటే.. అందుకు అనుగుణంగా విమాన టిక్కెట్లు, హోటళ్ల బుకింగ్‌లపై డిస్కౌంటును అందించే కార్డును తీసుకోవచ్చు. ఇది మీ ఖర్చులను తగ్గిస్తుంది.


కార్డును ఎంచుకునేటప్పుడే దాని నిబంధనలు, షరతులను జాగ్రత్తగా తెలుసుకోవాలి. ముఖ్యంగా వడ్డీ రేట్లు, వార్షిక రుసుములు, జరిమానాలకు సంబంధించి నియమాలు చూసుకోండి.

క్రెడిట్ కార్డులు స్వల్పకాలిక అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. వీటిని వాడినప్పుడు సకాలంలో చెల్లించే బిల్లులతో క్రెడిట్ స్కోరును నిర్మించుకోవచ్చు. ఇల్లు, వాహనం కొనడం తదితర సందర్భాల్లో క్రెడిట్ స్కోరు బాగుంటే రుణంపై వడ్డీ భారం తగ్గుతుంది.

ఏ కార్డును ఎంచుకోవాలో ముందుగా చూసుకోండి. దానికి సంబంధించిన వార్షిక రుసుము, వడ్డీ రేటు, ఆలస్య చెల్లింపుల రుసుములు తదితర వివరాలతో సహా దాని నిబంధనలు, షరతులు అర్థం చేసుకోండి.

కొత్తగా క్రెడిట్ కార్డును తీసుకుంటున్నారా? తొలుత తక్కువ పరిమితితో ఉండే కార్డును ఎంచుకోండి. ఇది మీ పరిధిలో ఖర్చు చేయడానికి అనుకూలంగా ఉంటుంది. మీ క్రెడిట్ స్కోరును పెంచడంలోనూ సహాయం చేస్తుంది.

క్రెడిట్ కార్డుల విషయంలో బాధ్యతగా ఉండాలి. మీ ఆర్థిక స్తోమతకు మించి అప్పు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయి. మీ క్రెడిట్ కార్డుపై బాకీని ఎప్పుడూ పూర్తిగా చెల్లించండి. కనీస మొత్తమే చెల్లిస్తూ ఉంటే వడ్డీ భారం మోయాల్సి వస్తుంది.



## జీబ్లీ స్టైల్‌లో మహీంద్రా ఫొటో

సోషల్‌మీడియా ఓపెన్ చేయగానే జీబ్లీ ఇమేజ్‌లు దర్శనమిస్తున్నాయి. ఓపెన్ ఏఐ సంస్థ ఇటీవల చాట్‌జీపీటీలో జీబ్లీ స్టూడియోను ప్రవేశపెట్టినప్పటినుంచి ఈ సదుపాయాన్ని నెటిజన్లు ఎక్కువగా వినియోగిస్తున్నారు. దేశాధినేతలు, నాయకుల చిత్రాలకు యానిమేషన్ రూపం ఇస్తూ కార్టూన్ తరహా ఫొటోలను సృష్టిస్తున్నారు. తాజాగా ఓ యూజర్ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఫొటోను జీబ్లీ స్టైల్‌లో క్రియేట్ చేసి ‘ఎక్స్’ వేదికగా పంచుకున్నాడు. దీన్ని చూసి అవాక్కైన మహీంద్రా ఆ ఫొటోను తన పోస్ట్‌లో షేర్ చేశారు. ‘ఈ జీబ్లీ ఇమేజ్‌లను ఎలా రూపొందించాలో నేర్చుకోవాలి’ అని వ్యాఖ్యలు జోడించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారుతోంది.

## ట్రంప్ సుంకాలు.. ఎదురుదెబ్బ కాదన్న భారత్!



దిల్లీ: భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించారు. భారత్‌పై 27 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు వెల్లడించారు. దీనిపై కేంద్ర వాణిజ్య శాఖ విశ్లేషణ ప్రారంభించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. అయితే, ఈ సుంకాలను తాము ఎదురుదెబ్బగా భావించడం లేదని పేర్కొన్నారు.

“ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావం మన దేశంపై ఎంత ఉండొచ్చనే అంశాన్ని వాణిజ్య మంత్రిత్వ శాఖ విశ్లేషిస్తోంది. అయితే, ఇక్కడో మార్గం ఉంది. అమెరికా ఆందోళనలను ఏ దేశమైనా పరిష్కరించగలిగితే.. ఆ దేశంపై సుంకాల తగ్గింపును ట్రంప్ యంత్రాంగం పరిశీలించే నిబంధన కూడా ఉంది. అందువల్ల ఇది మిశ్రమ ఫలితమే తప్ప.. భారత్‌కు ఎదురుదెబ్బ కాదు” అని సదరు అధికారి వెల్లడించారు.

ట్రంప్ విధించిన 26 శాతం టారిఫ్‌లో.. 10 శాతం సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వస్తుందని సదరు అధికారి తెలిపారు. మిగతా 16 శాతం ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు పేర్కొన్నారు. సుంకాల ప్రకటన సందర్భంగా భారత ప్రధాని మోదీ గురించి ట్రంప్ ప్రస్తావించారు. తనకు మోదీ గొప్ప స్నేహితుడని, అయితే భారత్ అమెరికాతో సరైన విధంగా వ్యవహరించడం లేదన్నారు. 52 శాతం సుంకాలను విధిస్తోందని ట్రంప్ అన్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి దాటాక 1.30 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 4 గంటలకు) వాషింగ్టన్ డీసీలో ట్రంప్ టారిఫ్‌లపై ప్రకటన చేశారు. ఈ రోజును ‘లిబరేషన్ డే’గా అభివర్ణించిన ఆయన.. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.

. అయితే కనీసం 10% సుంకం చెల్లించాలని స్పష్టం చేశారు. అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న ఇతర దేశాలపై మాత్రం.. ఆయా దేశాలు విధిస్తున్న సుంకాల్లో సగం మేర తాము విధిస్తున్నట్లు వెల్లడించారు. భారత్ తమ ఉత్పత్తులపై 52% సుంకం విధిస్తున్నందున, తాము 27% సుంకం విధిస్తున్నట్లు తెలిపారు.



## ఇది ఊహించని అదృష్టం

'ఓదెల రైల్వే స్టేషన్' లాక్‌డౌన్ టైమ్‌లో ధైర్యం చేసి తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవ్వరం అనుకోలేదు. ఓ విధంగా ఇది మాఅందరికీ ఊహించని అదృష్టం.' అని హెబ్బాపటేల్ అన్నారు. నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో తమన్నా నటించిన చిత్రం 'ఓదెల 2'.

ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా ముఖ్య పాత్రధారులు. దర్శకుడు సంపత్ నంది సూపర్‌విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో డి.మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హెబ్బాపటేల్ విలేకరులతో ముచ్చటించారు.

' 'ఓదెల రైల్వే స్టేషన్'కీ ఈ సినిమాకు అస్సలు సంబంధం లేదు. ఫస్ట్‌పార్ట్ అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఇదేమో సూపర్ నాచురల్ థ్రిల్లర్. 'ఓదెల'కంటే ఇది మచ్ బిగ్గర్. ఆడియన్స్‌కి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే అద్భుతమైన ఎలిమెంట్స్ ఉంటాయి ఇందులో. ఇందులో నా సిస్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు తమన్నా. మా ఇద్దరి కాంబినేషన్ సీన్స్ కూడా ఉంటాయి.

ఫస్ట్‌పార్ట్‌లో నా పాత్ర ఎంత ఇంపాక్ట్ చూపించిందో.. ఈ సెకండ్ పార్ట్‌లో కూడా అంత ఇంపాక్ట్ చూపిస్తుంది. నటిగా నా స్థాయిని, నాపై నాకు నమ్మకాన్ని పెంచిన పాత్ర ఇది. సంపత్‌నంది నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాననే అనుకుంటున్నా. నటిగా తమన్నా నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. అశోక్‌తేజ క్లారిటీ ఉన్న దర్శకుడు. ఆయనతో పనిచేయడం ఓ మంచి ఎక్స్‌పీరియన్స్.' అంటూ చెప్పుకొచ్చారు హెబ్బా పటేల్.



## నాని సినిమాలో కార్తి

ఈ మేలో 'హిట్: ది థర్డ్ కేస్'తో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు నాని. విజయవంతమైన 'హిట్' ఫ్రాంచైజీలో భాగంగా శైలేశ్ కొలను తెరకెక్కించిన చిత్రమిది. వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకాలపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. శ్రీనిధి శెట్టి కథానాయిక. దీంట్లో అడివి శేష్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, ఇప్పుడీ చిత్రంలో మరో అతిథి పాత్ర కోసం తమిళ కథానాయకుడు కార్తిని రంగంలోకి దించినట్లు సమాచారం. ఇటీవలే ఆయన చిత్రీకరణలో పాల్గొన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే 'హిట్ 4'ను కార్తితో కొనసాగించే అవకాశమున్నట్లు నెట్టింట చర్చ మొదలైంది. ఎందుకంటే ఈ ఫ్రాంచైజీలో వచ్చిన గత చిత్రాల్లో తదుపరి భాగం చేయబోయే హీరోని క్లైమాక్స్‌లో అతిథిగానే పరిచయం చేశారు దర్శకుడు. ఈ నేపథ్యంలో కార్తి అతిథి పాత్రలో కనువిందు చేయనున్నారనగానే అది 'హిట్ 4' కోసమేనన్న ప్రచారం ఊపందుకుంది. మరి అదే నిజమవుతుందా? లేదా? తెలియాలంటే మే 1వరకు వేచి చూడాలి. ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే శక్తిమంతమైన పోలీసు పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జె.మేయర్, ఛాయాగ్రహణం: సాను జాన్ వర్గీస్.



## అర్జున్ యుద్ధం ఆ రోజే

కుంతీదేవి కోసం కురుక్షేత్ర యుద్ధం చేసిన అర్జునుడు తానంటున్నారు నందమూరి కల్యాణ్‌రామ్. ఇప్పుడాయన కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. సయీ మంజ్రేకర్ కథానాయిక. విజయశాంతి కీలక పాత్ర పోషించారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా ఈ నెల 18న రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం గురువారం ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అందులో కల్యాణ్‌రామ్ యాక్షన్ కోణంలో సీరియస్ లుక్‌తో ఆసక్తికరంగా కనిపించారు. తల్లి-కొడుకు అనుబంధాలతో ముడిపడి ఉన్న యాక్షన్ కథతో రూపొందిన చిత్రమిది. కల్యాణ్ రామ్ తల్లిగా వైజయంతి ఐపీఎస్ పాత్రలో విజయశాంతి అలరించనున్నారు.







## ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్ర... జాక్

"టిల్లుని మరిచిపోయేలా ఉంటుందని చెప్పలేను కానీ... జాక్ మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోయే మరో మంచి పాత్ర" అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా... బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'డి.జె.టిల్లు', 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో టిల్లుగా ప్రేక్షకులపై తనదైన ముద్ర వేసిన సిద్ధు... ఇందులో ఓ రహస్య ఆపరేషన్ కోసం రంగంలోకి దిగిన జాక్ అనే యువకుడిగా సందడి చేశారు. ట్రైలర్ ఆవిష్కరణ అనంతరం సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "ఇది చాలా పెద్ద కథ. దర్శకుడు చెప్పగానే నచ్చింది. ఆయన ఈసారి జానర్ మార్చి ఈ సినిమా చేశారు. టిల్లు పాత్రలు ఏ మీటర్‌లో ఉంటాయో, జాక్ అంతకుమించి ఉంటుంది. ఆ సినిమాలు పాత్ర ప్రధానంగా సాగితే... ఇందులో పాత్రతోపాటు, కథకీ ప్రాధాన్యం ఉంది. చాలా మలుపులు ఉంటాయి. స్క్రీన్‌ప్లే సినిమాని పరుగులు పెట్టిస్తుంది. కొన్ని ఎపిసోడ్స్ అంతర్జాతీయ స్థాయిలో ఉంటాయి" అన్నారు.

దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ మాట్లాడుతూ "పాత్ర సిద్ధు ఫ్లేవర్‌లో కనిపించినా, లోపల నా స్టైల్ భావోద్వేగాలు, సందేశం ఉంటాయి. సిద్ధులాంటి నటుడితో పనిచేయడం ఏ దర్శకుడికైనా చాలా సులభం. తనని నమ్మితే చాలు... సన్నివేశం అద్భుతంగా వస్తుంది. రచన నుంచే తను ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యాడు. జాక్ పాత్ర, సంభాషణల విషయంలో సిద్ధుకి స్వేచ్ఛ ఇచ్చా. తను చాలా బాగా చేశాడు. ప్రతి ఒక్కరిలోనూ జాక్ ఉంటాడు. ఆ జాక్ ఎవరనేది ఎవరికి వాళ్లు తెలుసుకోవాలనేది ఈ సినిమా. వైష్ణవి కళ్లతోనే నటించారు. ఆమె గొప్ప స్థాయికి వెళతారు. ఇతర నటీనటులు, సాంకేతిక బృందం మంచి సహకారం అందించింది" అన్నారు.వైష్ణవి చైతన్య మాట్లాడుతూ "బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ నుంచి చాలా నేర్చుకున్నా" అన్నారు.



## మళ్లీ 'పంచాయత్' కష్టాలు

ఓటీటీ వేదికగా ఎన్నో భిన్నమైన వెబ్‌సిరీస్‌లు వచ్చినా.. అందులో మనసుకు హత్తుకునేలా నిలిచిపోయేవి కొన్నే ఉంటాయి. అందులో ఒకటే ఈ 'పంచాయత్' వెబ్‌సిరీస్. ఏమాత్రం అంచనాలు లేకుండా విడుదలై సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకుందీ సిరీస్. ఇప్పటికే మూడు సీజన్లుగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సిరీస్‌లో 'పంచాయత్ సీజన్ 4' రాబోతుంది. దీనికి దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్నారు. జితేంద్ర కుమార్, నీనా గుప్తా, రఘువీర్ యాదవ్, ఫైజల్ మాలిక్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా "ఇప్పుడు మరోసారి 'పంచాయత్" అనే వ్యాఖ్యతో ఈ సిరీస్ జులై 2న రాబోతున్నట్లు ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించింది. ఇంజినీరింగ్ పూర్తి చేసిన అభిషేక్ త్రిపాఠి అనే వ్యక్తి.. ఉద్యోగావకాశాలు లేక ఓ మారుమూల గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా విధుల్లో చేరతాడు. దీంతో ఆయన జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది. ఆ ఉద్యోగంలో ఇమడలేక.. రోజు రోజుకు కష్టాలు పెరుగుతుంటాయి. మరి ఈ క్రమంలో అభిషేక్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయనేది ఈ సిరీస్ కథాంశం.

## బాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ దర్శకుడు కన్నుమూత



బాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ దర్శకుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత మనోజ్ కుమార్ (87) శుక్రవారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 1937లో జన్మించిన హరికృష్ణ గోస్వామి (మనోజ్ కుమార్) 1957లో 'ఫ్యాషన్' చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 'కాంచ్ కీ గుడియా' అనే సినిమాలో నటించి గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత దర్శకుడిగా, రైటర్‌గా, నటుడిగా ప్రేక్షకులకు చేరువయ్యారు. ఎక్కువగా దేశభక్తి సినిమాలు తెరకెక్కించడంతో ఆయన పేరు 'భరత్‌కుమార్'గా మారిపోయింది. 40 సంవత్సరాలకు పైగా సినీ పరిశ్రమకు సేవలు అందించారు. బాలీవుడ్‌లో అగ్రహీరోలతో సినిమాలు రూపొందించారు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు బ్లాక్‌బస్టర్‌గా నిలిచాయి. అమితాబ్ బచ్చన్ హీరోగా మనోజ్ తెరకెక్కించిన 'రోటీ కపడా ఔర్ మకాన్' చిత్రం 1974లోనే అతిపెద్ద విజయం సాధించిన సినిమాగా నిలిచింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,